Millet revolution in drought-hit TS

Women farmers across 70 villages in Zaheerabad rewrite history, celebrate 'Patha Pantala Panduga'

VIVEK BHOOMI

Jharasangam (Medak Dist): At a time when farmers across Telangana are succumbing to severe drought conditions, about 5,000 women farmers spread across 70 villages in Zaheerabad constituency are paving the way to conserving biodiversity by millet farming in an organic way. What was started two-decades ago by a small group of like-minded people who founded the Deccan Development Society (DDS) has now created a millet revolution of sorts among farmers in the area. Interestingly, farmers in these villages continue the tradition of holding 'Patha Pantala Panduga', celebrating their agro biodiversity, ecological agriculture and millet farming every year.

The inaugural ceremony of the month-long celebrations began at Edakulapally village in Jharasangam mandal on Thursday. The farmers, mostly women, arrived at the venue with caravans decked with diverse millet seeds produced by them using organic methods of farming. Folk music and dances filled the air that reflected a sense of rural enlightenment.

There were stalls promoting millet farming, soil health preservation/ improvement and other organic methods of achieving high yields. This is the 17th such festival organised by DDS, which will carry on until the next month, where caravan would move from village to village, interacting with and empowering villagers to take up millet farming to protect biodiversity. It is interesting to know that in this unique festival people do not offer prayers to any particular God but treat the 'seeds' they produce as their God. They beautifully decorate the carts with millets, offer prayers to the seeds and parade the carts (temple of seeds) in villages. The carts are decorated with great millets/sorghum (jonna), finger millets (ragi), kodo millets (arikelu), common millet (variga), spiked millets (sajja), Italian millets (korra), little millets (samalu) and barnyard millets (udalu), among several other varieties.

A foriegner dancing with villagers during 'Patha Pantala Panduga' in Jharasangam village in Medak district on Thursday

Women farmers of DDS grow up to 52 crop varieties in Kharif (monsoon) using no irrigation, no hybrid seeds, no external inputs or chemicals. In Rabi (winter) season, they grow up to 27 crops. Though currently there are 5,000 regular members in DDS, about 1,00,000 are slowly converting themselves to millet farming, according to P Satish, Director of DDS.



Millet farming is an age-old tradition in Telangana, which faded away with the advent of commercial farming. What was spread across 50,000 hectares in united Andhra Pradesh has shrunk to less than 15,000 hectares in the recent years. Crops like cotton have been taken up of late. Millets are still grown in parts of Telangana and Andhra Pradesh.

Millets can be grown in rainfed conditions with a rainfall of 300 mm to 500 mm, whereas crops like paddy need 1,200-1,300 mm rainfall. Millets require no irrigation and they can grow on almost all soil types. They are also a storehouse of nutrition. According to Satish, climate change may not allow the use of water for agriculture purposes by 2050, as the temperature would go up by 2 or 2.5 per cent by then. He believes that when water becomes scarce, malnutrition would shoot up. Hence, by promoting millet farming, he hopes the State and the Central governments will provide the same benefits to farmers growing millets, as they treat other farmers. "Rice in Public Distribution System (PDS), which has been predominantly occupying as the food for the poor should be replaced or combined with millets. According to Food Security Act, out of the 25 kgs, 7 kgs should include millets costing Rs 1 per kilo," he said.

Women farmers, who are currently growing milletts in as little as 1 or 2 acres, have been using 30 per cent of the produce for their household consumption and selling the restt. They are hoping the government comes up with a way to encourage them technologically and financially, so that they can grow more.

Mobile biodiversity festival flagged off

OUR BUREAU

Jharasangam (Medak): Institute of Millet Research (IIMR) Director TG Nageshwara Rao has announced a series of steps being taken up by the institute to promote millet farming among the people of Telangana and Andhra Pradesh.

He was the chief guest at the 17th mobile biodiversity festival being organised by Deccan Development Society (DDS) at Jharasangam mandal on Thursday.

Speaking on the occasion, Nageshwara Rao said that the institute had released 30 hybrid and 30 improved varieties of millet seeds into the market. He felt that Jowar was not getting into the market as desired because of low demand and lack of awareness among the public.

He said that the institute has come up with Jowari roti-making machines keeping in mind the difficulty people may face in preparing them as it can be time consuming. The institute has prepared 20 food items from Jowar and certain ready-to-eat foods using Jonna, Raagi and Sajja like Vermicelli, biscuits, pasta, puffs and heat exuded products using Jowar.

Calling upon the millet farmers of DDS to not only produce millets but also learn to make these food preparations and market them, he announced that IIMR was also offering free training to the farmers every month so that they could become more self-sufficient, earning higher profit margin for their products.

Elaborating on what more could be done using millets, he said that by using sweet sorghum varieties, jaggery and bio-ethanol could also be produced using Jowar, which according to him was a better alternative to sugarcane farming, as it takes only 3- 4 months to get the crop, whereas sugarcane takes more than a year to grow. He said Jowar could be used as fodder for cattle and that it could increase the milk output by 5-10 per cent.

He added that the institute has also come up with 'Attracting rural Youth for Agriculture' (ARYA) programme and introducing Reapers and Millet Processing Mills on community basis.

He disclosed that tribal sub-plan funds and front-line demonstrations (giving seeds and economic support through bank loans) were also being facilitated by the institute.

By using sweet sorghum varieties, jaggery and bio-ethanol could also be produced using jowar, which is a better alternative to sugarcane farming,as it takes only 3- 4 months to get the crop

Rukmini, founding member of DDS requested Nageshwara Rao to consider IIMR training certificates given to the farmers after the completion of training as consideration for giving bank loans instead of property pass books which are usually sought by the banks while giving loans. She said that usually the property would be in the name of the husbands, due to which the women farmers were being devoid of financial assistance.

Seeking bankers' help, she hoped women going in groups for loans could be given loans in a liberal manner. Pointing out the huge discrepancy in the farmers' sex ratio (only 13 female farmers per 100 male farmers), she hoped that the government should recognise women farmers as farmers as well, who should be extended all kinds of support by the government.

Deccan Development Society (DDS) Director P Satish, Director, DDS, expressed hope that Nageshwara Rao would act as a link between the farmers and the government.

HYDERABAD, FRIDAY, JANUARY 15, 2016

THE HINDU

INDIA'S NATIONAL NEWSPAPER SINCE 1878

'Introduction of millets in hostels possible'

Bio-diversity festival commences on a colourful note

R. AVADHANI

YEDAKULAPALLE (MEDAK DISTRICT): The month-long bio-diversity festival commenced on a colourful note in this remote village on Thursday. Bullocks and carts were decorated with colours and pink ribbons were tied to the horns of bullocks.

The healthy bullocks were ready to commence the month-long journey, halting in seventy-odd villages in four mandals on the way. The carts were fixed with transparent boxes exhibiting millets of different varieties. For a change, women farmers were in the forefront in organising the festival pushing male dominance to the backseat.

G.D. Priyadarshini, Commissioner and Director of Agriculture, promised to introduce millets in hostels, provided there was an increase in production.

"You are now producing millets that can be consumed by your family members and the remaining can be set aside for sale in the market. If you are able to increase production, we would introduce it in hostels at primary level. I will raise this issue at both the State and Central Government level and demand for introduction of millets in Public Distribution System (PDS)," said Ms. Priyadarshini, while addressing farmers after formally inaugurating the 17th Bio-diversity festival here on Thursday.

The festival was organised by the Deccan Development Society (DDS), an NGO working with farmers on millets in four mandals of Zaheerabad. The programme was presided over by DDS director P.V. Satheesh.

Mr. Satheesh, in response, said that they were ready to take up the responsibility of increasing the production and urged the government to create level-playing field for millet farmers. Stating that introduction of millets in PDS was left to the State Government, he said that at least two kilograms of jowar should be distributed along with four kilograms of rice in the PDS system.

He urged the State government to encourage crops that sustain the life of farmers, mother earth and environment. Some of the women farmers present also expressed willingness to increase production, provided there was assurance for buying the yield.

B. Hukya Naik, Joint Director, Agriculture, said there was potential for introduction of millets in hostels and mid-day meals.

Dr. T.G. Nageswra Rao, Director, Indian Institute of Millet Research, said different varieties of foods with millets were possible and efforts are on to increase the demand for millets.

"It's amazing that the area is vibrating with millets," concluded Kevin from Australia.

సాక్షి 24|7
మెదక్
శుక్రవారం 15-1-2016

హోష్టళ్లకూ చిరుధాన్యాలు!

జహీరాబాద్: చిరు ధాన్యాలను పరిశీలిస్తున్న రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ప్రియదర్శిని

జాతరలో విదేశీయుల సందడి

పాత పంటల జాతరలో మహిళల కోలాటం

రేషన్ ద్వారా జొన్నలు

- ఈ అంశాలను పరిశీలిస్తాం
- సాగు విస్తీర్ణం పెరగాలి
- వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని వెల్లడి
- ఏడాకులపల్లిలో పాత పంటల జాతర ప్రారంభం

పాత పంటల జాతర గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఝరాసంగం మండలం ఏడాకుల పల్లిలో జాతరను వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెరగాలన్నారు. అలాగే చిరుధాన్యాలను హాస్టళ్లకు ఇచ్చే విషయాన్ని, రేషన్ ద్వారా జొన్నలు ఇచ్చే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళతానన్నారు. 30 రోజుల పాటు సాగనున్న ఈ జాతర జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్ మండలాల్లోని 34 గ్రామాల్లో కొనసాగుతుంది. ఇదిలా ఉండగా.. ఏడాకులపల్లిలో సందడి నెలకొంది. జాతరకు మహిళా రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. చిరు ధాన్యాల ప్రయోజనాలను తెలిపే పాటలను పాడి అలరించారు. అందంగా అలంకరించిన ఎడ్లబండ్లతో ప్రదర్శన నిర్వహించారు. జాతరకు వచ్చిన విదేశీయులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వివరాలు 2లో

చిరు ధాన్యాలతో సిరులు

- సాగు విస్తీర్ణం మరింత పెరగాలి
- రేషన్ ద్వారా జొన్నలు ఇచ్చే విషయం పరిశీలిస్తాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ జేడీ ప్రియదర్శిని
- ఏడాకులపల్లిలో 17వ పాత పంటల జాతర ప్రారంభం

చిరుధాన్యాలను ప్రదర్శిస్తున్న మహిళలు

రేషన్‌పై జొన్నలు ఇవ్వాలంటూ సంతకం

ఏడాకులపల్లిలో ఎద్ద బండ్ల ప్రదర్శన

జహీరాబాద్:

చిరుధాన్యాల సాగు మరింత పెరగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ జేడీ ప్రియదర్శిని కోరారు. అప్పుడే అవసరం మేరకు అందించడంతో పాటు మార్కెట్ సౌకర్యం కూడా కల్పించేందుకు వీలు ఉంటుందన్నారు. గురువారం ఝరాసంగం మండలం ఏడాకులపల్లిలో డీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 17వ పాత పంటల జాతరను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రియదర్శిని మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంత రైతులు రేషన్ కార్డుపై ఒక్కొక్కరికి రెండు కిలోల జొన్న ధాన్యం అందించాలని డిమాండ్ చేస్తున్నందున ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. చిరు ధాన్యాల ఆహారాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో అందించే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు చిరు ధాన్యాలు సరఫరా చేయాలన్నా అందుకు అనుగుణంగా పంట సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉంటుందన్నారు. పంట సాగు విస్తీర్ణం పెరిగినట్లయితే మార్కెట్ సదుపాయం కూడా ఏర్పాటు అవసరమన్నారు. హైదరాబాద్ ప్రాంతం వారికి కూడా డీడీఎస్ చిరు ధాన్యాలను అందించడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో డీడీఎస్ డైరెక్టర్లు పి.వి.సతీష్, రుక్మిణీరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హుక్యానాయక్, గ్రామ సర్పంచ్ పి.మాణిక్‌ప్రభు, ఎంపీటీసీ లాజర్‌లు పాల్గొన్నారు.

భారీగా పడిపోయిన జొన్న పంట

గతంతో పోలిస్తే.. జొన్న పంట సాగు భారీగా పడిపోయిందని చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. జొన్న పంట ఒకప్పుడు 20 మిలియన్‌హెక్టార్లలో పండించే వారని, ఇప్పుడు అది 4 మిలియన్ హెక్టార్లకు పడిపోయిందన్నారు. మద్దతు ధర లేక పోవడం, రైతులకు ఈ పంటల సాగు పట్ల ఆసక్తి లేక పోవడమే కారణమన్నారు. చాలా మందికి జొన్నరొట్టెలు చేయడం కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. తాము 30 రకాల కొత్త జొన్న వంగడాలను తయారు చేశామని, వాటి తో రైతులు అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు.

ప్రాణం తీసే పంటలు వద్దు

ప్రాణం తీసే పత్తి పంటల సాగును రైతులు పూర్తగా మానుకోవాలని, ప్రాణం పోసే చిరు ధాన్యాలను మాత్రమే సాగు చేసి సంతోషంగా ఉండాలని డీడీఎస్ డైరెక్టర్ పి.వి.సతీష్ అన్నారు. చిరు ధాన్యాలకు నీరు, విద్యుత్ అవసరం ఉండదన్నారు. చిరు ధాన్యల సాగును ప్రభుత్వం ప్రోత్సహించి మద్దతు ధరను ఇవ్వాలన్నారు. బోనస్ కూడా ఇచ్చినట్లయితే రైతులు సంతోషంగా సాగు చేస్తారన్నారు. చిరు ధాన్యాల సాగు వల్ల రైతుల ఆత్మహత్యలు కూడా ఉండబోవన్నారు.

సేంద్రియ పంటల సాగుకు ప్రోత్సాహం

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హుక్యానాయక్ అన్నారు. సేంద్రియ వ్యవసాయంతో పాటు చిరు ధాన్యాల పంట సాగు పట్ల రైతులు ఆసక్తి చూపాలన్నారు. దీంతో ఇది మరింత విస్తరించేందుకు వీలుంటుందన్నారు. సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ ఇప్పటికే వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ ఇప్పించారన్నారు.

జాతర కట్టిపడేసింది: విదేశీయులు

పాత పంటల జాతర తమను ఎంతగానో ఆకట్టుకుంది. జాతరను చూసి ఎంతో సంబరంగా ఉందని కెనడాకు చెందిన కెవిన్ అన్నారు. అప్రంటీస్ నిమిత్తం రాష్ట్రానికి వచ్చామని, ఈ జాతర గురించి తెలుసుకుని ప్రత్యేకంగా వచ్చానన్నారు. పాత పంటల ధాన్యం గురించి తెలుసుకునే అవకాశం కలిగిందని ఇంగ్లండ్‌కు చెందిన జార్జి అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ఇక్కడి మహిళలు నన్ను ఎంతో ఆప్యాయంగా చూస్తుండడం నన్నెంతో సంబర పడేలా చేసింది. వీర కట్టుకోవడం కూడా సంతోషంలో ముంచెత్తింది ని స్వీడన్‌కు చెందిన క్యారెలెన్ అన్నారు.

జీవవైవిధ్య సంరక్షకులకు సత్కారం

సత్కారం అందుకుంటున్న మంజుల, సుశీలమ్మ, బక్కమ్మ, చిత్రంలో అధికారి ప్రియదర్శిని, నాగేశ్వరరావు తదితరులు

ఝరాసంగం: సేంద్రియ వ్యవసాయం చేస్తూ జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తున్న మహిళా రైతులను ఘనంగా సత్కరించారు. ఐదుగురు మహిళా రైతులను సత్కరించి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. ఏడాకులపల్లి గ్రామానికి చెందిన సుశీలమ్మ, గుంతమర్పల్లికి చెందిన సంగమ్మలను రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ డి.జి.ప్రియదర్శిని సత్కరించారు.ఎల్గోయి గ్రామానికి చెందిన ఉప్పరి బక్కమ్మను చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ నాగేశ్వరరావు సత్కరించగా, న్యాల్‌కల్ మండలం గుంపోటి గ్రామానికి చెందిన మంజూలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హుక్యా నాయక్, టేకూరు గ్రామానికి చెందిన జి.సుజాతను డీడీఎస్ డైరెక్టర్ వి.రుక్మిణీరావు సత్కరించారు. ఈ సందర్భంగా వారు సేంద్రీయ వ్యవసాయం, చిరు ధాన్యాల సాగు ప్రోత్సాహానికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

జీవ వైవిధ్య సంరక్షులకు సన్మానం చేస్తున్న దృశ్యం

'పాత పంటల జాతర' ప్రారంభం

- చిరుధాన్యాల రక్షణలో డీడీఎస్ కృషి అభినందనీయం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని

నవతెలంగాణ-ఝరాసంగం

చిరుధాన్యాల పరిరక్షణకు, వాటి ప్రాధాన్యాన్ని చాటి చెప్పేందుకు నిర్వహిస్తున్న 'పాత పంటల జాతర' గురువారం మెదక్ జిల్లా ఝరాసంగం మండలం ఏడాకులపల్లిలో ప్రారంభమైంది. 17 ఏండ్లుగా మెదక్ జిల్లాలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన ఎడ్లబండ్లలో విత్తనపు కుండలను పెట్టి ఈ జాతరను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా జహీరాబాద్ నియోజకవర్గం, పరిసరాల్లోని మొత్తం 70 గ్రామాల్లో నెల రోజులపాటు ఈ జాతరను నిర్వహిస్తారు. చిరుధాన్యాల విత్తనాలను సొంతంగా నిల్వచేయడానికి, పండించడానికి రైతులను, ముఖ్యంగా మహిళా రైతులను డీడీఎస్ ప్రోత్సహిస్తోంది. కొద్ది భూమిలో అయినా ఈ చిరుధాన్యాలను పండిస్తూ రైతులు నష్టాలను తెచ్చుకోవడంలేదు. ఏటా విత్తనాలు కొనడం, అందులోనూ నకిలీ విత్తనాలతో పంట నష్టపోతుండటమే కాకుండా రైతులకు ఖర్చు పెరుగుతోంది. అప్పులు చేసి వ్యాపార పంటలు పండించడం, దిగుబడి రాక ఓసారి, దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధర లభించక మరోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రస్తుత కాలంలో ఈ 'పాత పంటల జాతర'కు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది.

పాత పంటల జాతరను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ జీడీ ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీఎస్ కృషిని ఆమె కొనియాడారు. ఈ ప్రాంత మహిళా రైతులు ముందుకు వచ్చి అంతరించిపోతున్న పాత పంటలు పండించడం, వాటిని ప్రచారం చేయడం అభినందించాల్సిన విషయమని అన్నారు. చిరుధాన్య పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. డీడీఎస్ డైరెక్టర్ పీవీ సతీశ్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా ఇస్తున్న 6 కిలోల బియ్యంతో పాటు జొన్నలనూ చేర్చాలని కోరారు. 4కిలోల బియ్యం, 2కిలోల జొన్నలు ఇస్తే చిరుధాన్యాలు పండిస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. జొన్నలు, సజ్జలు, కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలను రేషన్ దుకాణాల్లో ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. దీనిపై గ్రామాల్లో మంచి స్పందన ఉన్నదని చెప్పారు. భారతీయ చిరుధాన్య పరిశోధన సంస్థ డైరెక్టర్ టీజీ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ సంస్థలో చిరుధాన్య పంటలపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. శిక్షణలో ఉచిత భోజనంతో పాటు అలవెన్స్‌ను అందిస్తున్నామని ఆయన తెలిపారు.

చిరుధాన్యాలు పండించిన జీవవైవిధ్య సంరక్షకులు సుశీలమ్మ (ఏడాకులపల్లి), సంగమ్మ (గుంతమర్పల్లి), ఉప్పరి బక్కమ్మ (ఎల్గోయి), మంజుల (గుంజోటి), గడ్డమీది సుజాత (బేకూర్)లకు సన్మానం చేశారు. జాతరలో కళాకారులు ఆడిన కోలాటం ఆకట్టుకున్నది. అలంకరించిన విత్తనాల కుండలున్న ఎడ్లబండ్లతో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చిరుధాన్యాలతో వండిన వంటలను ప్రజలకు వడ్డించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ బీ హుక్యానాయక్, డీడీఎస్ డైరెక్టర్ వీ రుక్మిణిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాత పంటల జాతర

ఏడాకులపల్లిలో ఎగ్జిబిషన్‌లో తృణధాన్యాలు పరిశీలిస్తున్న అధికారులు

వార్త మెయిన్‌లో..

చిరుధాన్యాల సాగుతో ఎన్నో ప్రయోజనాలు

- రాష్ట్ర ప్రభుత్వం చిరుధాన్యాలకు మద్దతివ్వాలి: ప్రియదర్శిని

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వ్యవసాయశాఖ రాష్ట్ర కమిషనర్ ప్రియదర్శిని

8లో

చిరుధాన్యాల సాగుతో ఎన్నో ప్రయోజనాలు

సభలో ప్రసంగిస్తున్న కమిషనర్ శ్రీమతి ప్రియదర్శిని

- వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీమతి ప్రియదర్శిని

మన తెలంగాణ/ఝరాసంగం: రైతులందరు చిరుధాన్యాలనే సాగు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా చిరుధాన్యాలు, వసతి గృహాలలో, పాఠశాలలోని విద్యార్థులకు భోజనంలో చిరుధాన్యాల ఆహారం ఇవ్వడానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీమతి ప్రియదర్శిని అన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామంలో డెక్కన్ డెవలప్‌మెంట్ సోసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17వ పాత పంటల జాతరను కమిషనర్ ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏడాకులపల్లి గ్రామంలోని పూర్వ విధులలో డిడిఎస్ ప్రతినిధులు ఎద్ద బండ్లలో పలు చిరుధాన్యాలతో మహిళలు, పురుషులు కోలాటాలు ఆడుతూ పాడుతూ ర్యాలీ నిర్వహిస్తు చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీమతి జి.డి.ప్రియదర్శిని మాట్లాడుతూ డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ చిరుధాన్యాల అభివృద్ధి కోసం అంతర్జాతీయంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సంస్థ వల్లనే మళ్ళీ తెలంగాణ రాష్ట్రం చిరుధాన్యాల రాష్ట్రంగా మారుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం చిరుధాన్యాలకు పెట్టింది పేరుగా ఉండేదన్నారు. గత కొంత కాలంగా వాణిజ్య పంటల మత్తులో రైతులు చిరుధాన్యాలను మరిచిపోయారన్నారు. చిరుధాన్యాలతో ఎన్నో లాభలు ఉన్నాయన్నారు. చిరుధాన్యాలను సాగు చేయడంతో రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు చిరుధాన్యాల సాగుకు నీటి అవసరం ఉండదన్నారు. అతి తక్కువ పెట్టుబడితో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. అనంతరం డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ పివి సతీష్ మాట్లడుతూ డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ పాత పంటల జాతరను గత 17 సంవత్సరాలుగా నిర్వహిస్తుందన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి, వాణిజ్య పంటలు సాగు చేయడానికి రైతులు అధిక పెట్టుబడులు పెట్టి ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. చిరుధాన్యాలను పండించడం వల్ల రైతుల ఆత్మహత్యలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ టిజి నాగేశ్వర్‌రావు, డాక్టర్ రుక్మిణీరావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హుళ్య నాయక్, ఝరాసంగం మండల తహసీల్దార్ కరణ్‌కుమార్, ఎంపిడిఒ సిహెచ్. ఎల్లయ్య, ఝరాసంగం ఎస్ఐ ప్రభాకర్, ఏడాకులపల్లి గ్రామ సర్పంచ్ మాణిక్ ప్రభు, గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్, ఎంపిటిసి లాజర్‌లతో పాటు గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Fri, 15 January 2016
epaper.manatelangana.news/c/8137799

చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తాం

- పంటల సాగు పెరిగితే రేషన్ షాపుల్లో పంపిణీకి కృషి
- మద్దతు ధర కోసం ప్రభుత్వానికి నివేదిస్తాం..
- వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ప్రియదర్శిని
- ఏడాకులపల్లిలో ప్రారంభమైన పాతపంటల జాతర..

ప్రాణం పోసే పంటలను డోలారోహణం చేస్తున్న దృశ్యం

- పంట సాగు పెరిగితే రేషన్ షాపులో పంపిణీకి కృషి
- మద్దతు ధర కోసం ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం
- వ్యవసాయశాఖ రాష్ట్ర కమిషనర్ ప్రియదర్శిని
- ఏడాకులపల్లిలో ప్రారంభమైన పాతపంటల జాతర

చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తాం

ఎడ్లబండికి పూజ చేస్తున్న జేడీఏ హుక్యానాయక్

సుశీలమ్మకు ప్రశంసాపత్రం అందజేస్తున్న కమిషనర్

పాత పంటలు సాగు చేసే మహిళా రైతును సన్మానిస్తున్న జేడీఏ హుక్యానాయక్

మాట్లాడుతున్న కమిషనర్ ప్రియదర్శిని

జహీరాబాద్,నమస్తే తెలంగాణ /ఝరాసంగం: చిరుధాన్యాల పంటలు సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ప్రియదర్శిని అన్నారు. గురువారం ఝరాసంగం మండలం ఏడాకులపల్లిలో డీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాతపంటల జాతరను ప్రారంభించి మాట్లాడారు. చిరుధాన్యాల ఉత్పత్తులను రైతులు మార్కెట్‌లో అమ్ముకుందుకుంతో వాటిని హైదరాబాద్‌లో కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పాతపంటల సాగు విసరాలు సేకరిస్తుందన్నారు. చిరుధాన్యాల పంటలను రేషన్ షాపులో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతామని తెలిపారు. చిరుధాన్యాలను ప్రభుత్వ వసతి గృహాల్లో, పాఠశాలలో విద్యార్థులకు సరఫరా చేసేందుకు అవసరమైన పంట ఉత్పత్తులు కావాలన్నారు. చిరుధాన్యాల పంటను రేషన్ షాపులో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతామన్నారు. చిరుధాన్యాలను రైతులు ఎక్కువగా ఉత్పత్తి చేస్తే పౌరసరఫరా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు వీలుంటుందన్నారు. రేషన్ కార్డులకు చిరుధాన్యాలను పంపిణీ చేయాలంటే పంట ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

చిరుధాన్యాల సాగు తగ్గింది

డాక్టర్ టీజీ నాగేశ్వర్‌రావు, చిరుధాన్యాల పరిశోధన డైరెక్టర్

చిరుధాన్యాల పంటల సాగు తగ్గిపోవడంతో మార్కెటులో కొరత ఉందని చిరుధాన్యాల పరిశోధన డైరెక్టర్ టీజీ నాగేశ్వరావు అన్నారు. గతంలో జొన్నలు 20 మిలియన్ హైక్టార్లలో సాగు చేసే వారని, ప్రస్తుతం 4 మిలియన్ హైక్టార్లలో మాత్రమే సాగుచేస్తున్నారని వివరించారు. చిరుధాన్యాల పరిశోధన కేంద్రంలో 30 రకాల కొత్త జొన్న వంగడాలు తయారు చేశామన్నారు. రైతులు కొత్త వంగడాలు తీసుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. జొన్నలతో 20 రకాల రెడీ టూ ఈట్ పదార్థాలు జొన్న సేమియా, జొన్న నూడుల్స్, జొన్న బిస్కెట్స్, జొన్న పాప్స్, జొన్న పాస్తాలను తయారు చేసుకోనేందుకు వీలుందన్నారు. రైతులు జొన్నలతో వంటకాలు తయారు చేసి మార్కెట్‌లో అమ్ముకాలు చేపడితే అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జొన్నలతో తయారు చేసే వంటకాలపై రైతులకు శిక్షణ కల్పిస్తున్నామన్నారు. జొన్నల తో పాటు సజ్జలు, రాగుల్లో అధిక పోషకాలు ఉన్నాయని తెలిపారు.

పాత పంటల జాతర ప్రారంభం

పాత పంటల జాతర ఘనంగా ప్రారంభమైంది. ఝరాసంగం మండలంలోని ఏడాకులపల్లి గ్రామంలో డీడీఎస్ మహిళ సంఘల ఆధ్వర్యంలో పాత పంటల జాతర ప్రారంభమైంది. నెల రోజుల పాటు జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్ మండలంలో నిర్వహిస్తారు. పాత పంటల జాతరలో ఎడ్లబండ్లకు పూజలు చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జాతరలో పాత పంటలతో తయారు చేసిన వస్తువు ప్రదర్శనలో ఉంచారు. జొన్న, రాగులు, కొర్రలతో తయారు చేసి ఆహారం ప్రదర్శనలో ఉంచారు. కళాకారులు గ్రామంలో పాత పంటలతో ప్రదర్శన చేసి పాత పంటల ఆవశ్యకతను తెలిపారు. కళాకారులు జాతరలో పాత పంటలలో ఉన్న పోషకాలు రైతులకు వివరించారు. ఎడ్లబండ్లకు వ్యవసాయ శాఖ కమిషనర్, ప్రియదర్శిని, డా. నాగేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హుక్యానాయక్, గ్రామ సర్పంచ్ మానిక్ ప్రభు, ఎంపీటీసీ లాజర్‌లు పూజలు చేసి ర్యాలీని ప్రారంభించారు. పాత పంట జాతరలో జిల్లాతోపాటు కర్ణాటక, నిజామాబాద్ రైతులు, పాల్గొన్నారు.

జాతర సందర్భంగా కోలాటం ఆడుతున్న మహిళలు

చేదబావిని పరిశీలిస్తున్న అధికారులు

చిరుధాన్యాలకు మద్దతు ధర కల్పించాలి

ప్రభుత్వం చిరుధాన్యాలకు మద్దతు ధర కలిపించి, రైతులకు ప్రోత్సహించాలన్నారు. గత 17 సంవత్సరాలుగా పాత పంటల జాతర నిర్వహిస్తున్నాం. చిరుధాన్యాలు పండించడంతో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. చిరుధాన్యాలకు నీరు అవసరం లేదు. విద్యుత్తు అవసరం ఉండదు. పత్తి పంట ప్రాణం తీసే పంటగా మారిపోయింది. చిరుధాన్యాలు ప్రాణం పోసే పంటలుగా ఉన్నాయి. చిరుధాన్యాలు సాగు చేస్తున్న రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలి. చిరుధాన్యాలు సాగు చేస్తున్న రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం లేదు.

- పివి.సతీష్, డీడీఎస్ డైరెక్టర్

చిరుధాన్యాల సాగుకు పెట్టుబడి ఇవ్వాలి

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని 20 సంవత్సరాలుగా జాతర చేస్తున్నాం. ప్రభుత్వం వసతి గృహాల్లో చిరుధాన్యాల ఆహారం ఇవ్వాలి. తెలంగాణలోని నల్గొండ జిల్లాలో వసతి గృహం విద్యార్థులకు రాగి జావ ఇస్తున్నారు. దేశంలో ఎక్కువ మంది మహిళలు చిరుధాన్యాల పంటలు సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు.

డాక్టర్ రుక్మిణిరావు, డీడీఎస్ డైరెక్టర్

చిరుధాన్యాల సాగును పెంచేందుకు కృషి

వ్యవసాయ శాఖ చిరుధాన్యాల సాగును పెంచేందుకు కృషి చేస్తుంది. జిల్లా కలెక్టర్ చిరుధాన్యాల సాగు చేసే రైతులకు ప్రోత్సహించేందుకు కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చిరుధాన్యాల భోజనం పెట్టెందుకు ప్రయత్నం చేస్తాం. చిరుధాన్యాల సాగు పై రైతులకు అవగాహన కలిపిస్తాం.

హుక్యానాయక్,
వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్

సంగారెడ్డిలో నందడిగా సాగుతున్న పతంగుల కొనుగోళ్లు

8,9

సస్యశ్యామలమే..

సిసలు సంక్రాంతి

ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరం నడుంకట్టాల్సిందే



సిద్దిపేట చిత్రకారుడు రుస్తుం గీసిన చిత్రం

ఈనాడు, సంగారెడ్డి

సంక్రాంతి... ఒక్క మాటలో చెప్పాలంటే పంటల పండుగ. లోగిళ్లనిండా ధాన్యాలతో కళ కళలాడుతున్న గ్రామాల్లో రైతన్నలు సంతోషంతో చేసుకునే సంబరం. చెమ ఆలోచనలను మంటల్లో ఆహుతి చేసే భోగితో మొదలై తమకు సాగులో సాయం చేసిన పశువులకు పూజ చేసే కనుమతో ముగిసే ఉత్సవమిది. ప్రకృతితో మమేకమై మానవుడు జీవించాలనే విషయాన్ని ఈ పండుగ ప్రత్యక్షంగా మనకు బోధిస్తోంది. కానీ జిల్లాలో ప్రస్తుత పరిస్థితులు చూస్తే చాలా పర్యావరణ విధ్వంసంవల్ల జరుగుతున్న పరిణామాలు కళ్లకు కడతాయి. ఇష్టానుసారంగా అడవులు నరికేయడం, భూగర్భ జలాలు విపరీతంగా తోడేయడంతోపాటు వర్షపు నీటిని సంరక్షించే చర్యలు లేకపోవడంతో జిల్లావాసులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ పరిస్థితి పోయి మెతుకుసీమ మళ్లీ సస్యశ్యామలం కావాలంటే ప్రకృతి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతనే విషయాన్ని

మిగతా 7లో

స్వచ్ఛతకు నాంది..

దేశవ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్ స్ఫూర్తి అందరినీ కదిలిస్తోంది. ఈ పండుగ కూడా పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించేదే. ఉదయాన్నే మహిళలు వాకిళ్లలో కళ్లాపి చల్లి ముగ్గులు వేసి ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలు అందులో అలంకరణగా ఉంచుతారు. ఇక్కడి నుంచే మనం స్వచ్ఛ పాఠాన్ని నేర్చుకోవాలి. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యాధులను కలుగజేసే క్రిములను పారదోలడం ఇందులో అంతర్లీనంగా ఉన్న విషయం. మన ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎన్నో రోగాలను తరిమేసే అవకాశం ఉంది. ఇందుకోసం మనమంతా స్వచ్ఛ మెదక్‌లో భాగస్వాములమవ్వాలి.

రుూరాసంగం మండలం పడాకులపల్లిలో గురువారం పాత పంటల జాతర సందర్భంగా ప్రాణం పోసే పంటలకు డోలారోహణం నిర్వహిస్తున్న మహిళా రైతులు

అట్టహాసంగా పాత పంటల జాతర 16

మది నిండా కొత్త కాంతి

వచ్చింది వచ్చింది సంక్రాంతి
తెచ్చింది మదినిండా కొత్తకాంతి
హరివిల్లును తలపించే లోగిళ్లు
మురిపెమ్ముతో తీర్చినట్టి గొబ్బిళ్లు
పాడిపంటలు, భోగిమంటల సంబురం
సుసంస్కృతికే చిహ్నం ఈ పర్వదినం

– జలజారాణి, కవయిత్రి, సిద్దిపేట.

అట్టహాసంగా పాత పంటల జాతర

ఏడాకులపల్లి (ఝరా సంగం): మండలంలోని ఏడాకులపల్లిలో గురువారం పాత పంటల 17వ జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండలంతో పాటు ఇతర మండలాల నుంచి రైతులు, మహిళలు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రైతులు వాణిజ్య పంటల సాగుకు ప్రాముఖ్యత ఇవ్వడంతో జొన్నలు, కొర్రలు, రాగులు, కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అన్నదాతలు పోషక విలువలు మెండుగా ఉండే చిరుధాన్యాలను విస్మరించకుండా సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డీడీఎస్ సంస్థ పనిచేస్తున్న గ్రామాలను జీవ వైవిధ్య వారసత్వ ప్రదేశంగా గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు చెప్పారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా పాత పంటల జాతర నిర్వహిస్తూ సేంద్రీయ వ్యవసాయం, పంటల ప్రాముఖ్యత, చిరుధాన్యాల్లో పోషక విలువలు, పాడి పశువుల పోషణ తదితర అంశాలపై ఊరూరా అవగాహన కల్పించడం అభినందనీయమని కొనియాడారు. సంస్థ డైరెక్టర్ పీవీ సతీష్ అతిథులకు చిరుధాన్యాల లడ్డూలు, మిఠాయిలు రుచి చూపించారు. జాతరలో భాగంగా గ్రామంలో చిరుధాన్యాలతో అలంకరించిన ఎద్దుల బండ్లను ఊరేగించారు. కళాకారుల మజ్జ, కోలాటం, చిడతల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

చిరు ధాన్యాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని

మహిళా రైతులకు సన్మానం: దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ పరిధిలో పనిచేస్తున్న జీవ వైవిధ్య మహిళా సంరక్షకులను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. సుశీలమ్మ, సంగమ్మ, బక్కమ్మ, మంజుల, సుజాతను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని, అధికారులు హుక్యానాయక్, నాగేశ్వర్‌రావు, రుక్మిణీరావు చిరుధాన్యాలతో ఉన్న గురుగులు, జ్ఞాపికలు అందజేశారు.

ప్రాణం పోసే పంటలకు..: ప్రాణం పోసే పంటలైన చిరుధాన్యాలను ఉయ్యాలలో ఉంచి మహిళలు పాటలు పాడారు. వేదికకు ఇరువైపులా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్య అతిథులు, రైతులు, మహిళలు సందర్శించారు. ఎడ్లబండ్లకు ముఖ్య అతిథులు, సర్పంచి మాణిక్‌ప్రభు పూజ చేసి ఊరేగింపు ప్రారంభించారు. గ్రామంలో బాజాభజంత్రీలు, ఆటాపాటల మధ్య బండ్ల ఊరేగింపు సాగింది. జాతర కోఆర్డినేటర్ పూలమ్మ, బాలయ్య, ఎంపీడీవో ఎల్లయ్య, తహసీల్దార్ కరుణకుమార్, ఎస్సై ప్రభాకర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు లాజర్, సురేశ్, జయప్ప, నర్సింహలు, గ్రామస్థులు శ్రీనివాస్, పండరి పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగులో

తెలంగాణ ముందు

సేంద్రియ ఎరువుల తయారీని వీక్షిస్తున్న కమిషనర్ ప్రియదర్శిని

- తక్కువ వర్షాభావంతో అధిక దిగుబడి పంటలపై ప్రభుత్వాల చిన్నచూపు
- రైతు ప్రాణాలు బలిగొంటున్న పత్తికి అధిక ప్రాధాన్యతా?
- పాత పంటల జాతర ప్రారంభోత్సవంలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ సతీష్

యుగ యుగాల నుంచి ప్రజలకు ముఖ్య ప్రాణధారమైన చిరుధాన్యాలు పండించడంలో దేశం మొత్తంలో తెలంగాణ ప్రాంతమే మొదటి స్థానంలో ఉందని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ పివి సతీష్ వెల్లడించారు. తక్కువ వర్షాభావంతో అధిక దిగుబడిని ఇచ్చే పోషక విలువలు గల చిరుధాన్యాల

3

చిరుధాన్యాల సాగులో తెలంగాణ ముందు

సభలో ప్రసంగిస్తున్న డిడియస్ డైరెక్టర్ పివి సతీష్

రైతులనుద్దేశించి ప్రసంగిస్తున్న హుక్యానాయక్ జెడి

బండ్ల జాతరను ప్రారంభిస్తున్న దృశ్యం

మహిళా రైతులను సన్మానిస్తున్న దృశ్యం

(మొదటి పేజి తరువాయి)

ఝరాసంఘం, జనవరి 14(కెఎన్ఎస్): పంటలు పండించడానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, రైతుల ప్రాణాలను బలికొంటున్న పత్తి పంటల సాగుబడికి ప్రాధాన్యత నివ్వడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. ఏడాకులపల్లి గ్రామంలో గురువారం పాత పంటల జాతర ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. జొన్నలు, సజ్జలు లాంటి చిరుధాన్యాలను ఆహారభద్రత చట్టం ప్రకారం పౌరసరఫరాల పథకం కూపన్ల ద్వారా ఈ యేడు నుంచే పంపిణీ చేయాల నే రైతుల నినాదంతో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ 17వ పాత పంటల జాతర ఈరోజు ప్రారంభించామని ఆయన తెలిపారు. సంప్రదాయంగా అలంకరించిన 16 ఎడ్ల బండ్లతో పాత పంటల ఊరేగింపులు నియోజకవర్గ ప్రాంతంలోని నాలుగు మండలాలలో కొనసాగుతుందని చెప్పారు. జహీరాబాద్, ఝరాసంఘం, న్యాల్‌కల్, రాయికోడ్ మండలాల పరిధి గ్రామాలలో 30 రోజుల పాటు కొనసాగె వ్యవసాయ జీవవైవిధ్య జాతర సంబరాలలో లక్ష మంది స్త్రీ, పురుషులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సరిహద్దు ప్రాంతంలో గల జహీరాబాద్ నియోజకవర్గంలోని సంఘం పరిధి గ్రామాలకు చెందిన రైతులకు సక్రమించిన తరతరాల నాటి వ్యవసాయ పద్ధతులలో పండించిన జొన్న, సజ్జ, కొర్ర, చిరుధాన్యాల ఎకరానికి 15 నుండి 20 రకాల దాక దిగుబడి సాధించే జీవవైవిధ్య సంప్రదాయాన్ని చిన్న, సన్నకారు రైతులైన దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళా రైతులు పండిస్తున్నారు. బీటిపత్తి, మొక్కజొన్న, సోయా చిక్కుడు, తదితర వాణిజ్య పంటలతో ప్రజా వ్యవసాయాన్ని కంపెనీ వ్యవసాయంగామారుస్తున్న బహుళ జాతి కంపెనీల స్థా పూరిత వ్యవస్థప్రక్రియను డిడియస్ వ్యతిరేకిస్తున్నదని ఆయన అన్నారు. కార్యక్రమాని ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ కమీషనర్ జిడి ప్రియదర్శని, చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ టిజి నాగేశ్వరరావు, మెదక్ జిల్లా జెడి హుక్యానాయక్, అఫ్జల్ బేగం ఎడిఎ, వినోద్ కుమార్ ఎడిఎ, ఝరాసంఘం ఎంపీడీఓ ఎల్లయ్య, తహశీల్దార్ కరుణకుమార్, ఎంపీటీసీ తలారీ లాజర్, సర్పంచ్ మాణిక్‌ప్రభు పాల్గొన్నారు.

పాత పంటల జాతర ప్రారంభం

జహీరాబాద్, జనవరి 14 (కెఎన్ ఎన్) : డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ 20 రకాల చిరుధాన్యాలను పండించే జీవవైవిధ్య సాంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషనర్ జిడి ప్రియదర్శిని సంతృప్తిని వ్యక్తం చేసారు. ప్రజల ఆరోగ్యానికి మేలు చేసె చిరుధాన్యాలను కూడ ప్రభుత్వ పరిధి పౌరసరఫర ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు అందివ్వటానికి కృషి చేస్తామని కమీషనర్ సదాభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. మెదక్ జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండల పరిధి ఏడాకులపల్లి గ్రామంలో గురువారం నాడు డిడియస్ 17వ పాత పంటల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమీషనర్ పరిసర ప్రాంతాలలో అత్యధిక పోషక విలువలు గల చిరుధాన్యాలను పండిస్తున్న సన్నకారు, చిన్నకారు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. చిరుధాన్యాల పరిశోధన సంస్థడైరెక్టర్ డాక్టర్ టిజి నాగేశ్వరరావు మాట్లాడుతు గతంలో 20 మిలియన్ హెక్టార్లలో రైతులు పండించే జొన్న పంట ప్రస్తుత కాలంలో వర్షభావం కాలానుగుణ మార్పుల మూలంగా నేడు ఆ జొన్న పంట 4 మిలియన్ హెక్టార్ల స్థాయికి పడిపోయిందన్నారు. వాస్తవానికి మధుమేహ వ్యాధులకు అత్యంత ఉపయోగకరంగా, శక్తివంతంగా సహకరించే జొన్న పంటపై ఈతరం వారికి అవగాహన లేకపోవడం మూలంగా తరతరాల నుంచి సక్రమించిన చిరుధాన్యాల పంటల దిగుబడి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో ఆశించిన మేర విక్రయాలు కొనసాగక పోవడం కూడ కొంతమేర కారణమేనని ఆయన అన్నారు. ఇటీవల గత కొంత కాలం నుంచి చిరుధాన్యాల పరిశోధన సంస్థనేతృత్వంలో సరికొత్త 30 రకాల కొత్త జొన్న వంగడాల విత్తనాలను రూపొందించామన్నారు. తెలంగాణ ప్రాంతంలోని జహీరాబాద్ పరిసర ప్రాంతం చిన్నకారు, సన్నకారు రైతులు వ్యవసాయ ఉత్పత్తి పరిధిలో పరిగణించే చెఱుకు పండించడానికి 12 నెలల సమయం పడుతుందని అదే జొన్న పంట పండించడానికి మాత్రం 3 నుంచి 4 నెలల కాల వ్యవధి సరిపోతుందన్నారు. జొన్నలతో అల్కాహాల్ని కూడ తయారు చేసె అవకాశాలు మెండుగా ఉన్నాయని తమ సంస్థ పరిశోధనలో వెల్లడయిందన్నారు. జొన్న పంట ద్వారా ఎక్కువ చొప్ప రావడానికి, దాంతో పాటు ఆ చొప్పను మేతగా వేసిన పశువులు, పాడి గేదెలు పాలు కూడ ఎక్కువగా ఇచ్చె కొత్త జొన్న వంగడాన్ని కూడ తమ సంస్థ పరిశోధనల ద్వారా రూపొందించిదన్నారు. జొన్నలతో పాటు సజ్జలు, రాగులలో కూడ ఎక్కువ పోషక విలువలు ఉంటాయని తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాలలో, మధ్యాహ్న భోజనంలో ఒక జొన్న రొట్టెలతో పాటు రాగులతో తయారు చేసిన అంబలి ఇవ్వటానికి ప్రభుత్వ సంబంధిత శాఖ అధికారులతో తాము సంప్రదింపులు కూడ చేస్తామన్నారు. డిడియస్ డైరెక్టర్ డాక్టర్ రుక్మిణిరావ్ మాట్లాడుతు భారతదేశ వ్యాప్తంగా మహిళా రైతులందరు చిరుధాన్యాలు పండించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ఆలాంటి చిన్నకారు, సన్నకారు గ్రామీణ ప్రాంత రైతులకు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తగిన విధంగా ప్రోత్సహకాలు అందించాలన్నారు. డిడియస్ సంస్థ మొట్ట మొదటి సారిగా సంచార వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలలో కూడ చిరుధాన్యాల విత్తనాలను సన్నకారు, చిన్నకారు రైతులకు అందివ్వడానికి గత 20 సంవత్సరాల నుండి నిర్విరామంగ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో చిరుధాన్యాల పంటలు పండించే చిన్నకారు, సన్నకారు 500 మంది మహిళ రైతులతో వచ్చె నెలలో సమావేశం ఏర్పాటు చేసి చిరుధాన్యాల పంటల అభివృద్ధి కోసం రైతులకు కావాల్సిన సౌకర్యాలు, ప్రోత్సహకాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పించడానికి సమయాత్తం అవుతున్నామని అన్నారు. మెదక్ జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ హుక్యనాయక్ మాట్లాడుతు డిడియస్ సంస్థ అనుబంధ గ్రామాల రైతులు సాంప్రదాయ రీతిలో చిరుధాన్యాల పంటలను సాగుబడి చేస్తున్న విధి విధానాలపై ఇతర ప్రాంతాల రైతులు కూడ మక్కువ కనబరుస్తున్నారన్నారు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు పివి సతీష్ మాట్లాడుతు జాతీయ ఆహారభద్రత చట్టం ద్వారా పౌరసరఫరాల ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వమే సరఫర చేయాలనె తలంపుతో గత 17 సంవత్సరాల కాలం నుంచి ప్రతి యేటా జాతర జరుపుతున్నామన్నారు. వాస్తవానికి దేశంలో ఆహారభద్రత ఉన్నప్పటికీ ఆ చట్టం ద్వారా ప్రజలకు పోషక విలువలున్న ఆహార తిండి గింజలు అందడం లేదన్నారు. భారతదేశంలో వస్తున్న వాతావరణ మార్పుల రిత్య అత్యంత పౌష్టిక విలువలు గల చిరు ఆహార ధాన్యాలు రాబోయే తరనికి ఎంతో ఆత్యవసరమని పివి సతీష్ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఏడాకులపల్లి సుశీలమ్మ, గుంతమర్పల్లి సంగమ్మ, ఎల్గోయి ఉప్పరి బక్కమ్మ, గుంజోటి మంజుల, బేకూర్ గడ్డమీది సుజాత అనే మహిళ రైతులను జీవవైవిధ్య సంరక్షులుగా గుర్తింపునిచ్చి సన్మానించారు. ఏడాకులపల్లి సర్పంచ్ మాణిక్‌ప్రభు, ఎంపిటిసి తలారి లాజర్, జాతర కోఆర్డినేటర్ బాలయ్య, డిడియస్ ప్రజా సంబంధాల సమన్వయకర్త మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

డిడియస్ అనుబంధ మహిళా రైతుల కోలాటం

జ్యోతి ప్రజ్వలన చేసిన వ్యవసాయ కమీషనర్ జిడి ప్రియదర్శిని దృశ్యం

డిడియస్ డైరెక్టర్ పివి సతీష్ మాట్లాడుతున్న దృశ్యం

ఆంధ్రభూమి

మెదక్

శుక్రవారం 15 జనవరి 2016 | 8 పేజీలు

సంక్రాంతి సంబురాల్లో భాగంగా చిన్నశంకరంపేటలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళ

చిరు ధాన్యాలతో నాణ్యమైన ఆహారం

ఝరాసంగం, జనవరి 14: చిరు ధాన్యాల ద్వారా పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం లభిస్తుందని వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ప్రియదర్శిని అభిప్రాయపడ్డారు. గురువారం ఝరాసంగం మండలం ఏడాకులపల్లి గ్రామంలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 17వ పాత పంటల జాతర ప్రారంభ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనరు మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకుండా కేవలం సేంద్రీయ ఎరువులను వినియోగించి పండిస్తున్న చిరు ధాన్యాలతో వండిన వంటలను తినడం వల్ల సంపూర్ణమైన ఆరోగ్య పరిరక్షణ దోహదపడుతుందన్నారు. తాము చిన్న తనంలో జొన్న రొట్టెలను తినేవాళ్లమని వివరించారు. చిరుధాన్యాలు పండిస్తున్న మహిళ రైతులను ప్రశంసించారు. పేద వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరకులతో పాటు జొన్నలు కూడా సరఫరా డిడిఎస్ సంస్థ కోరిందన్నారు. ఇందుకై వ్రాతపూర్వకంగా విన్నవిస్తే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ప్రజలకు సరిపోయేంత చిరు ధాన్యాలను పండించగలరా అంటూ మహిళా రైతులను ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రోత్సహించి మరిన్ని గ్రామాలకు తమ సంస్థను విస్తరింపజేస్తే అవసరమైన మేరకు చిరు ధాన్యాలను సాగు చేసే అవకాశం లేకపోలేదని మహిళలు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు సూచించారు. డిడిఎస్ సంస్థ డైరెక్టర్ సతీష్ మాట్లాడుతూ దేశంలో ఆహార భద్రత చట్టం ఉన్నా పోషక విలువలతో కూడిన తిండి లేక అనేక మంది జబ్బుల భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. చిరు ధాన్యాలు, పోషక విలువలను అందించే పంటలను సాగు చేయడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. చిరు ధాన్యాల సాగుకు ఎక్కువ వర్షపాతం అవసరం లేదని, కరెంటు ఉపయోగం లేకపోవడం, రసాయ ఎరువులు, పెస్టిసైడ్స్ వాడకపోవడం వల్ల వాతావరణ సమతుల్యతను కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. చిరు ధాన్యాలకు గిట్టుబాటు ధరను చెల్లించి వాణిజ్య పంటగా విస్తరించిన పత్తి పంటను నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. చిరు ధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్త నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఒకప్పుడు 20 మిలియన్ హెక్టార్లలో జొన్న పంటను పండించేవారని, ఇప్పుడు అది కేవలం 4 మిలియన్ హెక్టార్లకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. హైదరాబాద్ నగరంలో 50 శాతం మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వీరంతా జొన్న రొట్టెను తింటే మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చన్నారు. పట్టణాల్లో జొన్న రొట్టె అంటే ఏమిటో తెలియని దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రోజుకు ఒక జొన్న రొట్టె, రాగులతో తయారు చేసిన అంబలిని అందిస్తే పిల్లల్లో రోగ నియంత్రణ శక్తిని పెంపొందించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో చిరు ధాన్యాల పరిశోధక డైరెక్టర్ టిజి.నాగేశ్వర్‌రావు, గ్రామ సర్పంచ్ మానిక్ ప్రభు పాటిల్, ఎంపిటిసి సభ్యుడు లాజర్, డిడిఎస్ డైరెక్టర్లు పివి.సతీష్, వి.రుక్మిణిరావు, వ్యవసాయ శాఖ జెడి హుక్యా నాయక్, తహశీల్దార్ కరుణాకుమార్, ఎంపిడిఓ ఎల్లయ్య, ఎడి వినోద్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం చిరు ధాన్యాల విత్తనాలు, ఎడ్ల బండ్లపై అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో కోలాటం, మదీన ఆటలు అలరించాయి. మహిళలు ఆలపించిన జానపద గేయాలు అందరిని ఆకట్టుకున్నాయి. పత్తిని పండించరాదని, పత్తితో ఏర్పాటు చేసిన రాక్షస బొమ్మను దహనం చేసారు. వివిధ రకాల పద్ధతుల్లో చిరు ధాన్యాలను ఎక్కువ సంఖ్యలో పండించిన సుశీలమ్మ, సంగమ్మ, బక్కమ్మ, మంజుల, సుజాత మహిళా రైతులను ఈ సందర్భంగా సన్మానించారు.

జాతర ప్రారంభానికి ముందు సంప్రదాయంగా ఎద్దులకు పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్ మానిక్ ప్రభు

సేంద్రియ సాగుకు చేయూత

పాత పంటల జాతరలో మహిళా రైతును సన్మానిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని

- త్వరలో ముఖ్యమంత్రితో చర్చిస్తా
- డీడీఎస్ సేవలు భేష్
- రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని
- ఏడాకులపల్లిలో పాత పంటల జాతర ప్రారంభం
- ఆకట్టుకున్న కోలాటాలు, ఎడ్ల బండ్ల ఊరేగింపు

(ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి /ఝరాసంగం)

సేంద్రియ సాగుకు చేయూత

◆ త్వరలో ముఖ్యమంత్రితో చర్చిస్తా ◆ డీడీఎస్ సేవలు భేష్ ◆ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని

ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి/ఝరాసంగం: సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం తరపున చేయూత అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని స్పష్టం చేశారు. డీడీఎస్(దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో ఝరాసంగం మండలం ఏడాకులపల్లి గ్రామంలో గురువారం పాత పంటల జాతరను ఆమె ప్రారంభించి మాట్లాడారు. త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సేంద్రియ రైతుల గురించి చర్చిస్తామని చెప్పారు. జిల్లాలో డీడీఎస్ ఆధ్వర్యంలో రైతులను చైతన్యపర్చడం అభినందనీయమని అన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించే చిరుధాన్యాల సాగుపై రైతులు ఆసక్తి చూపాలని ఆమె సూచించారు. చిరుధాన్యాల్లో అధిక పోషకాలు ఉంటాయని, వాటితో చేసిన ఆహారాన్ని తీసుకుంటే ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. చిరుధాన్యాలు ఏ ప్రాంతంలో లభిస్తాయని చాలా మంది తమ కార్యాలయానికి వచ్చి అడుగుతుంటారని చెప్పారు. వారిని హోమ్‌సైన్స్ కళాశాలకు వెళ్లాలని సూచిస్తాని, తాను కూడా అక్కడి నుంచే చిరుధాన్యాలను కొనుగోలు చేస్తానని తెలిపారు. చిరుధాన్యాల సాగుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడుతానన్నారు. డీడీఎస్ డైరెక్టర్ పీవీ సతీశ్ మాట్లాడుతూ, చిరుధాన్యాలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం కల్పిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామన్నారు. ఇప్పటికే చాలామంది రైతులు సేంద్రియ వ్యవసాయం కోసం తమ సలహాలు తీసుకుంటున్నారని చెప్పారు. మార్కెట్లో చిరుధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. భారతీయ చిరుధాన్య పరిశోధన సంస్థ డైరెక్టర్ టీజీ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ, చిరుధాన్యాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. రైతులకు ప్రోత్సాహం ఉంటేనే ఆశించిన స్థాయిలో ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు. జేడీఏ హక్యానాయక్ మాట్లాడుతూ, జిల్లా వ్యవసాయ శాఖ నుంచి డీడీఎస్ సొసైటీ రైతులకు తగిన ప్రోత్సాహం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీడీఎస్ డైరెక్టర్ రుక్మిణిరావు, సర్పంచ్ మాణిక్ ప్రభు, ఎంపీటీసీ లాజర్, జాతర కోఆర్డినేటర్లు పూలమ్మ, బాలయ్య, మహిళా రైతులు మొగులమ్మ, సుశీలమ్మ, సంగమ్మ, బక్కమ్మ, మంజుల, సుజాత పాల్గొన్నారు.

ఆరంభం అదుర్స్

సేంద్రియ ఎరువుల ద్వారా చిరుధాన్యాలు పండిస్తూ ఆదర్శంగా నిలవడమే కాకుండా 70 గ్రామాల్లో మహిళా రైతులను చైతన్యపర్చిన డీడీఎస్ 17వ పాత పంటల జాతర ప్రారంభోత్సవం ఏడాకులపల్లిలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రియదర్శిని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత జీవవైవిధ్యంపై పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. విత్తనాల ప్రతిష్టాపనతోపాటు, ఆ విత్తనాలను ఉత్సవ విగ్రహాలుగా ఊరేగించారు. మహిళారైతుల కోలాట ప్రదర్శనలు, రైతుల సంప్రదాయ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సేంద్రియ ఎరువులు, వాటితో పండించిన చిరుధాన్యాలు, వాటితో తయారు చేసిన తినుబండారాలను ప్రత్యేక స్టాళ్లలో ప్రదర్శించారు. చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించే ఎడ్లబండ్ల ప్రదర్శన ఆకట్టుకుంది. పలువురు విదేశీ ప్రతినిధులు జాతరలో ఆసక్తిగా పాల్గొనడం విశేషం.